పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# దానియేలు మరియు సింహముల గుహ

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

రాజైన దర్యావేషు తన రాజ్యమంతటిపైన అధిపతులుగా ఉండుటకై నూట ఇరువదిమంది  అధిపతులను నియమించి వారిపైన ముగ్గురిని ప్రధానులుగా నియమించాడు. వారిలో దానియేలు ముఖ్యుడు.



రాజగు దర్యావేషు తన రాజ్యమంతటిపైన దానియేలును ముఖ్య అధిపతిగా నియమించుటకు ఉద్దేశించాడు.



మిగతా అధిపతులు దానియేలుపై అసూయను పెంచుకొని అతనిపై ఏదైన నేరము మోపుటకు ప్రయత్నించారు కాని దానియేలులో వారు ఏ లోపమును కనుగొనలేకపోయారు.



వారు ఎంత తీవ్రముగా ప్రయత్నించినను దానియేలులో వారు ఏ లోపమును కనుగొనలేకపోయారు. దానియేలు నమ్మకస్థుడై ఏ నేరమైనను తప్పయినను చేయక తన పనిని శక్తిలోపము లేకుండా సమర్ధముగా చేయుచువచ్చాడు.



వారు దానియేలులో ఏ లోపమును కనుగొనలేమని తెలిసికొని, దానియేలును ఇబ్బంది పెట్టుటకు దానియేలు అనుదినము తన దేవునికి చేయుచున్న ప్రార్ధనను తమకు అవకాశంగా మలుచుకొనుటకు ఆలోచించారు.






కుయుక్తితో దానియేలు శత్రువులు రాజు చేత ఒక శాసనమును పుట్టించి రాజునకు తెలియకుండానే దానిపై రాజుచేత సంతకమునుకూడా చేయించారు. ఆ శాసనమేమనగా ప్రజలందరూ రాజునకు మాత్రమే ప్రార్ధన చేయాలి లేనిచో రాజాజ్ఞను ధిక్కరించి వారందరూ సింహముల గుహలో పడద్రోయబడుతారు.

రాజైన దర్యావేషు నూతన శాసనమును చేయుట.



ఈ సంగతి తనకు తెలిసినప్పటికీ,
దానియేలు యధాప్రకారముగా తన
యింటికి వెళ్ళి గది కిటికీలు తెరచి
దేవునికి ప్రార్ధించాడు.







అప్పుడు ఆ మనుష్యులందరూ గుంపుగా వచ్చి దానియేలుపై రాజుకు ఫిర్యాదు చేశారు. రాజు దానియేలును రక్షించుటకు ప్రయత్నించినను కాపాడలేకపోయాడు. శాసనము ప్రకారం దానియేలును సింహపుగుహలో పడద్రోయుటకు రాజు ఆజ్ఞాపించాడు.

బంట్రౌతులు దానియేలును పట్టుకొనిపోయి సింహముల గుహలో పడద్రోశారు. అప్పుడు రాజు దానియేలుతో "నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించును" అని అన్నాడు.



ఆ రాత్రియంతయు రాజుకు నిద్ర పట్టలేదు. మరుసటి ఉదయమునే రాజు సింహపుగుహ యొద్దకు వెళ్ళాడు.





గుహ దగ్గరకు రాగానే రాజు దుఃఖస్వరముతో దానియేలును పిలిచి "నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా?" అని అతనిని అడిగాడు. ఇప్పుడు దానియేలు ఇవ్వబోయే ప్రత్యుత్తరమును బహుశా రాజు ఊహించిఉండడు.



దానియేలు
రాజుతో "రాజా,
నేను నా దేవుని దృష్టికి
నిర్దోషినిగా కనబడితిని
గనుక ఆయన తన దూతను
పంపి సింహములు నాకు ఏ
హానియు చేయకుండ వాటి
నోళ్ళు మూయించాడు.
నేను నీ దృష్టికి నేరము
చేసినవాడను
కాదుగదా!"
అని అన్నాడు.



రాజైన దర్యావేషు మహా సంతోషముతో దానియేలును సింహపుగుహనుండి బయటకు తీయమని ఆజ్ఞాపించాడు.



దానియేలును దేవుడే
రక్షించాడని రాజైన దర్యావేషు
తెలిసికొని దానియేలుపై నిందను
మోపినవారిని సింహపుగుహలో
పడద్రోయించాడు.
సింహములు
వారిని చంపి
తినివేశాయి.



రాజైన దర్యావేషు దానియేలును పరలోకమందున్న దేవుడు రక్షించిన సంగతిని లోకమంతయు తెలిసికొనులాగున తన రాజ్యములో ఉన్న ప్రజలందరూ దానియేలు దేవునికి భయపడవలెనని వ్రాయించాడు. దర్యావేషు దానియేలును గొప్పగా హెచ్చించి ఘనపరచాడు.



దానియేలు మరియు సింహముల గుహ

ఈ కథను మనము బైబిలులో

దానియేలు **6**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.